# చుక్క

దొమ్మరసాని గడ ఎక్కుతోంది. కింద నుంచుని డోలు కొడుతున్నాడు ముసలాడు. ముసల్ది గడపట్టుకుని నుంచుంది. డోలు శబ్దంవిన్న జనమంతా పోగవుతున్నారు.

"మంచి వయస్సులో ఉందిరోయ్

మంచి అందగత్తెరోయ్" చూస్తూ నిలబడ్డ జనం అనేక రకాలుగా కామెంట్సు చేస్తున్నారు.

"ఎన్ని ఊళ్ళో తిరిగివస్తున్నారుట్రా"

అందరిచూపులూ గడఎక్కుతున్న ఆమెవైపే ఉన్నాయి.

పచ్చనిరంగుకాస్త తరిగిఉంది ఆమెవంటిరంగు. చక్కని పొడవు. దానికి తగిన ఒళ్ళు. ఎర్రనిచీర కట్టింది. అరటిబోదల్లా తెల్లగా, బలంగాఉన్న రెండుకాళ్ళమధ్యనుంచి బిగించిపెట్టిందిగోచీ ఎరనిజాకెట్టు తొడిగింది. వంటిని అంటిపెట్టుకునిఉన్న ఆజాకెట్టు లోంచి గుండ్రని ఆమెస్తనద్వయంమీదే ఉన్నాయి మగవారి చూపు లన్నీ. మెడలో ఎర్రపూసలపేరు, చేతులకి ఎర్రగాజులు, చెవులకు ఎర్రపూసల దుద్దులు, కళ్ళనిండా కాటుకతో మరింత విశాలంగా కనబడుతున్నాయిఆకళ్ళు. ఎండవేడికి ఆమెముఖంకందింది ఎర్రగా ఉంది. సరస్సులోనుంచి లేచివచ్చిన తామరకన్యలా ఉంది ఆ వయసుకత్తె.

"చుక్కా గడ ఇమ్మన్నావా" కిందనున్న ముసల్ది అడిగింది వంగి గడ అందుకుంది 'చుక్క'.

ముందుగా తీగమీద కుడిపాదం పెట్టింది. గడ రెండు చేతులతో పట్టుకుని బాలన్సు చూసుకుంది. రెండవపాదం తీగమీద పెట్టింది.

కిందనుంచి విజిల్స్ ఆపకుండా వస్తున్నాయి. డోలు ఆగకుండా కొడుతున్నాడు ముసలాడు. అప్పుడప్పుడే తప్పటడుగులు నేర్చుకున్న రాజహంసలా భయంతో ముందుకు నడుస్తున్న 'చుక్క' కిందనిలబడ్డ జనానికి వయ్యారంగా కనబడింది. పమిట చెంగు బిగించికట్టిన ఆమెనడుము మరింత సన్నగా కనబడుతోంది తీగ మధ్యలోకి వచ్చింది బొమ్మరసాని. ముందు నిలబడి ఆమె ముఖఅందాన్ని, ఆమె స్తనాల కదలికను చూసి లొట్టలేస్తున్నారు కొందరు. విజిల్స్ వేస్తున్నారు. కేరింతలు కొడుతున్నారు కొందరు. కొందరు చిల్లరి ఆవేశంతో ఆమెమీదికి విసురుతున్నారు.

కొందరు వెనకనుంచి బిగించికట్టిన గోచీకి ఇరుపక్కలా ఉన్న విశాలమైన ఆమె పిరుదుల కదలిక చూసి ఆవేశంతో గంతు లేస్తున్నారు.

రాలుతున్న డబ్బులు కొంగులో పోసుకుంటోంది ముసల్ది. పక్కనే అష్టవకరంగా ఉన్న మూడేళ్ళ పిల్లాడు ఇవేమీ పట్టనట్టు మట్టిలో ఆడుకుంటున్నాడు.

గడమీద ఆమె పడుతున్న బాధ ఎవరికీ తెలీడం లేదు. ఆకలితో పొట్ట నకనకలాడుతోంది. ఎండవేడికి తల తిరిగిపోతోంది రాత్రి ముసలిమొగుడు మోటచేష్టలతో శరీరం పచి ముద్దలా ఉంది.

రోజూతాగి మొద్దులా నిద్రపోతాడు. ఎప్పుడో తాగనినాడు ఎను బోతులా వచ్చి మీదపడతాడు. ఎదిరిస్తే చావగొడతాడు. మొగుడు పేరు చెబితేనే చుక్క చీదరించుకుంటుంది. అయినా వాడితో వేగడం తప్పడంలేదు.

ఎన్నో ఊళ్లు తిరిగితిరిగి ఉదయం రాయవరం వచ్చారు. ఆ వూరు వచ్చిందిమొదలు ఆమెమనస్సు ఎందుకో నీళ్ళమీద ఎగురు తున్న చేపపిల్లలా ఎగసిఎగసి పడుతోంది. చిన్ననాటిసంఘటనలు గుర్తుకొస్తున్నాయి. మనస్సు ఆనందలోకాల్లో తేలిపోతోంది. తన విశ్వంబావ ఈవూళ్ళోనె ఉంటాడు. ఎక్కడైనా కనబడి గుర్తు పడతాడా! అతను గుర్తుపడితే తనేంచేయాలి. బావకౌగిట్లో తను. తనఒడిలో బావ. కాదుకాదు అలాజరగడానికి వీల్లేదు. అపవిత్ర మైన తను అతనినుండి దూరంగా పారిపోవాలి. మనస్సు ఎంత విదిలించుకున్నా ఆఆలోచన కొట్టుకుపోతోంది.

అలవాటుగా కాలు ముందుకు పోతోంది. గడలో బేలన్సు చూసుకుంటున్నాయి చేతులు.

ఈకులంలో ఈపిల్ల ఎట్టా పుట్టిందిరా? చిత్రంగానె వుంది. ఎక్కడో లేవదీసుకొచ్చిన బాపతేరా?

ఆమాటలు వింటుంటే ముసలాడి ప్రాణాలు పైకే పోతు న్నాయి. గడమీద ఉన్న చుక్కకు ఇవేమీ వినడటంలేదు.

తను బావ అదోలోకం.

కింద ఆగకుండా డోలుచప్పుడు. విజిల్సు, కేకలు,చప్పట్లు జనానికి ఉత్సాహం పొంగివస్తోంది.

అకలితో ఉన్న 'చుక్క' ఎండవేడి భరించలేక పోతోంది. ఎంత అదుపులో పెట్టుకున్నా ఆగడంలేదు.

మరోపక్క బావఆలోచనలు. బావదగ్గరకు వస్తున్నాను. బావనుండి దూరంగా వెళ్ళిపోవాలి.

ఒక్క గజంమేర ఉంది అంతే తీగ. జనం వచ్చేసెయ్యి. వచ్చేసెయ్యి అంటు అరుస్తున్నారు.

చిల్లర పూలవర్షంలా కురుస్తోంది.

తల తిరిగిపోతోంది. బావ నాదగ్గరకు రాకురాకు. చేతిలో గడ జారి కిందపడింది. తర్వాత ఆమె అంత ఎత్తునుంచి నేల కొరిగిపోయింది. తలచిట్లి రక్తం కారిపోతోంది. ముక్కు అదిరి రక్తంవస్తోంది. పళ్లు నేలకుతగిలి పళ్ళనుంచి రక్తం. జనం చుట్టు ముట్టారు. 'చుక్క' అంటు బావురుమంది ముసల్ది. కోపమొస్తే ముసలాడు చంపేస్తాడని తెలుసు.

"ఓసి ముండకానా ఎంతపనిచేశావే" అంటూ పక్కనున్న గడతీసుకుని చావకొట్టాడు. చలనంలేని చుక్క కదల్లేదుమెదల్లేదు అమ్మఅనికూడా అనలేదు. జనం కొడుతున్న అతనిమీద పడ్డారు. రక్తపుమడుగులోఉన్న అమెను డాక్టరుదగ్గరికి తీసుకు పోదామను కున్నారు. అముసలాడు నాపెళ్ళాం దాన్ని ముట్టుకోకండి అంటూ అరిచాడు.

కొందరు అదృశ్యం చూడలేక డాక్టర్ని పిలుస్తామని పరు గెత్తారు. దగ్గర్లోఉన్న ఇంటికెళ్ళి డాక్టరికి ఫోనుచేశారు. డాక్టరు బయలుదేరుతున్నానని చెప్పాడు. ఆ చుట్టుపక్కల పేరుమోసిన

డాక్టరు విశ్వం. డబ్బుబాగానె సంపాదించాడు. దానితో బాటు అందరికి అందుబాటులో ఉన్నడాక్టరు అతనే. డబ్బున్నవాళ్ళదగ్గర పుచ్చుకుంటాడు. లేనివాళ్ళకు ఉచితంగాచేస్తాడు. రోగుల్ని సొంత బిడ్డల్లా చూసుకుంటాడు.

అందుకే అతనికి ఫోనుచేశారు.

ముసలాడు పెట్టితెరిచి ఏవో ఆకులు నూరి గాయాలమీద పోశాడు. తర్వాత కట్టుకట్టాడు. అయినా రక్తం కారుతూనేఉంది.

ఇంకా ఆమెకు మాట చూపులేదు. అలాగె పడుంది.

ఇంతలో డా॥ విశ్వం కారు రానే వచ్చింది. డాక్టరుగారు వచ్చారు, అంటూ జనం అరిచారు. చుట్టూ మూగిన జనాన్ని కొందరు తొలగించి డాక్టరుకు దారి చూపించారు.

నేలమీద రక్తపు మడుగలో పడున్న దొమ్మరసానిని చూశాడు.

దగ్గరగావెళ్ళి చెయ్యిపట్టుకుని నాడి చూడబోయాడు.

"నాభార్య చెయ్యి ముట్టుకున్నావంటె నీ తల పగిలిపోద్ది జాగ్రత్త" ముసలాడు బెదిరించి అతనికి అడ్డుగా నిలబడ్డాడు. రోగి ఆస్థితిలోఉండగా కాపాడటం డాక్టరువంతు. చావుబతుకుల్లో ఉంది ఆమె. ఆముసలాడు అడ్డువచ్చేటప్పటికి చెప్పలేని కోపం వచ్చింది డా। విశ్వానికి. చెయ్యిఎత్తి ఒకలెంపకాయ వేయబోయి అతన్ని దూరంగా తోసేశాడు. ఆమె చెయ్యి పట్టుకుని చెయ్యి చూశాడు. జ్వరం తగిలినట్టుంది.

ఆమెను ముట్టుకోగానె అతనిలో తెలియని అనుభూతిఏదో, తెలియని మమకారం, ప్రేమ, వాత్సల్యం ఒక్కసారి కలిగాయి.

అర క్షణంలోనుంచి లేవనెత్తి పక్కకు పడుకోబెట్టాడు. చేతికి ఇంజక్షన్ ఇచ్చాడు. వేడివేడి కాఫీ తెప్పించండి అన్నాడు.

అతని నోటిలోనుంచి మాటపైకి రాకుండానె జనం అమలు చెయ్యడానికి పరుగెత్తుతున్నారు.

హోటల్‌నుంచి ఒకకెటిల్‌తో టీ నాలుగు కప్పులతో బోయ్ పరుగెత్తుకొచ్చి నిలబడ్డాడు.

ముసలాడు కట్టినకట్టు విప్పేశాడు. మాసిన ఆగుడ్డపీలికను అవతలకు విసిరాడు. దెబ్బచుట్టు తడిగుడ్డతో తుడిచాడు. ఎవరో చెంబుతో నీళ్ళు అందించారు. చన్నీళ్ల ఆమె ముఖంమీద చల్లి తుడిచాడు.

అప్పుడు చూశాడు ఆమెముఖం. ఒక్కసారి అతని ఒళ్ళు జలదరించింది.

ఏమిటీ పోలికలు చనిపోయిన నీలిమ బ్రతికి ఉందా? ఇన్నాళ్ళు ఎక్కడ ఉంది?

దొమ్మరసానిగా నీలిమ. ఊహించుకోలేకపోయాడు.

ఆమె మెల్లగా కళ్ళుతెరిచింది. ఎదురుగా డా॥ విశ్వం. చటుక్కున చూపులు మరల్చుకుంది. మనుష్యులపోలిన మనుష్యులుంటారు. తొందర పడకూడదనుకున్నాడు విశ్వం.

లేచి కూర్చుని కాఫీ తాగుతోంది.

20 సం॥ వెనక్కు వెళ్ళింది అతని మనస్సు. అప్పటి నీలిమరూపంలో ఈమెను పోల్చుకున్నాడు. కాస్త లావెక్కింది అంతే.

అంతే

'నీలిమా' అంటు పిలిచాడు.

నోటితో మాట్లాడకుండానె "ఎవరు నువ్వు" అన్నట్లు సంజ్ఞచేసింది.

ఇదంతాచూసి ముసలాడు ముసల్దాని దగ్గరకు పరుగెత్తి "సామాను సర్దేసెయ్యి. మనం పారిపోవాలా-లేకపోతే ఈ జనం సంపేత్తారు" అన్నాడు.

ఇద్దరు గబగబా గడలు పీకేశారు. తీగవిప్పేసి చుట్టేశారు. అన్నీ కావడిలో కట్టేశారు.

ఇదంతా గమనిస్తూనె ఉంది చుక్క. అవేమి పట్టించుకోడంలేదు జనం. ఆమెవైపే చూస్తున్నారు. ఆమె అందాన్ని చూపులతోనె తాగుతున్నారు కొందరు. వెకిలిగా చూస్తున్నారు కొందరు.

"నీలిమా నిన్ను పోల్చుకోలేనంత మూర్ఖుడు కాదు ఈ విశ్వం" అన్నాడు గట్టిగా.

చుక్క మొహంపక్కకు తిప్పుకుని ఏసమాధానంఇవ్వలేదు

ఆమె ప్రమాదస్థితిలోఉంది. అందుకే హాస్పిటల్‌కి తీసుకుపోతానన్నాడు. ఆమె అంగీకరించలేదు.

"బతికి ఉన్నావన్న ధ్యాసలో ఇన్నాళ్ళు బతికానునీలిమా! బతికిఉన్న నువ్వు బండరాయిగా మారిపోయావని తెలుసుకోలేక

పోయాను. ఇంక నేను బతికి ఉండటమే అనవసరం. నీలిమా! ఎందుకింతగా మారిపోయావు? అంటూ వెక్కి వెక్కి ఏడవటం ప్రారంభించాడు.

ఆమె కళ్ళమ్మట నీళ్ళు కారడం ప్రారంభించాయి.

అంతవరకు విశ్వం మనస్సులో ఉన్న అనుమానం తీరి పోయింది. 'నీలూ' అన్నాడు సంతోషం పట్టలేక.

ఆమెకళ్ళు నీళ్ళతో నిండిపోయాయి. నీళ్ళు చెంపలమీదుగా జారిపోతున్నాయి.

రెండుచేతులు ఎత్తి దండం పెట్టింది నీలిమ. ఏమి చెబుతోందోనని ఎదురు చూస్తున్నాడు విశ్వం ఔను అన్నట్లుగా తలూపింది నీలిమ.

విశ్వం ఆనందానికి అంతులేదు.

నీలిమ చెప్పడం ప్రారంభించింది అపవిత్రమైన నన్ను ముట్టుకోకు విశ్వం దూరంగా ఉండు. నాఒళ్ళంటే నాకేఅసహ్యం. జనమంతా విరగబడి చూస్తున్నారు. ఆయాసపడుతోంది నీలిమ. మనపెళ్ళికి ముహూర్తంపెట్టారు. ఆరోజు పెళ్ళికూతుర్ని చేశారు.

నేను వంటినిండా వస్తువులతో నేను హాయిగా ఆడుతూ పాడుతూ తిరిగాను.

వీధిలో బొమ్మరాట ఆడుతున్నారు. అమ్మ అరుగు దిగ కూడదంది. అయినా నేను, లక్ష్మి కలిసి అరుగుమీదే నిలబడి చూశాం. ఆట అయిపోయిన తరువాత వాడు పైసలు అడగటానికి వచ్చాడు. అరుగుమీద నిలబడ్డ నేను ఐదు రూపాయలువేశాను.

వాడు నావంటికేసే చూస్తూ నిలబడ్డాడు. పమిట సద్దుకున్నాను. చల్లగా నూరేళ్ళు బతుకమ్మా! అంటూ దీవించి వెళ్ళిపోయాడు. అన్నినగలతో వాడి కంటబడి బాధపడలేదు. నన్ను అందరూ కోపంచేశారు. ఇంకా బాగా చీకటిపడలేదు. నేను లక్ష్మి కందితోటలోకి చెంబులుచ్చుకువెళ్ళాం. కందితోటమొదట్లోనెకూర్చున్నాం. చీకటిపడుతోంది అక్కా నేను బ్యాటరీలైటు పట్టుకొస్తానని ఉరికింది. అంతే. ఎవరో వెనకనుంచివచ్చి నాకు నల్లని ముసుగు వేశారు. నానోట్లో గుడ్డలు కుక్కారు. ఎక్కడికి తీసుకుపోయారో తెలీదు. ఎన్నోరోజులు నాకుసరిగా తిండి పెట్టలేదు. అసలు నాకు ఎక్కడున్నానో తెలీదు. ఏపల్లెటూరో తీసుకు వెళ్ళేవారు. భార్యతో ముందు పెంచుకుంటానన్నాడు. నానగలు అన్నీ అమ్మేశారు. తర్వాత పెళ్ళిచేసుకొన్నాడు. అడుగో ఆపిల్లాడునాకొడుకు. అష్టవంకగాఉన్న నాలుగేళ్ళకొడుకుని వేలుతో చూపించింది.

ఆముసలాడితో నీలిమ తలుచుకోగానె విశ్వం మనస్సును ఎవరో పిండినట్లయింది. మంచినీళ్ళతో ఆమె మింగిన విషంతో శరీరం నల్లబడింది. ఆమెపడ్డ కష్టాలు ఇట్టే గ్రహించుకున్నాడు.

ఆ ముసలాడిమీద కేసు పెడతానన్నాడు. ఒద్దు విశ్వం. వద్దు. నాశరీరం, మనస్సు, కోరికలు అన్నీ ఎప్పుడో చచ్చిపోయాయి. అయినా నేను చావలేదు. నిన్ను ఒక్కసారి చూసి చచ్చిపోదామని. ఈపేరు వినబడగానె నాకు చెప్పలేని ఆనందమనిపించింది. అమ్మతో నాన్నతో నాసంగతిచెప్పకు. నేను చచ్చిపోయాననుకుని ఉంటారు. మరిచిపోయిన వారిగాయాన్ని రేపకు.

వాడు కొట్టే దెబ్బలతో శరీరమంతా అలిసిపోయింది. నన్ను వెళ్ళిపోనీబావా అంతలోనె ఎక్కిళ్లువచ్చాయి. నన్ను సంతోషంతో వెళ్ళిపోనీ. ప్రాణాలు వదిలేసింది అంతవరకూ ఎవరూ గమనించ లేదు. సామానుతో చుక్క కొడుకుని తీసుకుని పారిపోయారు.

పోలీసురిపోర్టుఇస్తే వాళ్ళని తన్నవచ్చు. కాని నీలిమ ఏమీ చెయ్యొవద్దంది.

జనానికి తెలీదు మందు మింగిందని. దహనసంస్కారాలు పూర్తిచేశాడు. పాపం దొమ్మరసాని చనిపోయిందనుకున్నారు అంతా.